# బతుకు పోరు


రావు కృష్ణారావు



పొలం గట్టుమీద నడుస్తున్నాడు వెంకన్న. మండుతున్న ఎండలో పొలాలన్నీ ఖాళీగా వున్నాయి. ఎటుచూసినా నిండిన వరిమోళ్ళు తప్ప పచ్చని పరక కనిపించడంలేదు. అక్కడక్కడ దున్నిన ఆకుమళ్ళు ముక్కుపొడుం రంగులో కనిపిస్తున్నాయి. పెసర మినుము చేలు కొన్ని తీతకు సిద్ధంగా వున్నాయి. వెంకన్న నడుస్తూనే ఎవరికోసమో వెతుకు తున్నట్టుగా నలుదిక్కులా చూస్తున్నాడు.

కనుచూపుమేరలో ఎక్కడా మనుషుల జాడలేదు. పశువులు కూడా కనిపించడం లేదు. కాసేపటికి రైలు గట్టు చేరుకున్నాడు. బంటాల్లో నీళ్ళులేవు. బంటాలో దిగి రైలు రోడ్డెక్కాడు. ఒక్కక్షణం తటపటాయించి టవునువైపు నడక ప్రారంభించాడు. రైలు పట్టాల పక్కనే వున్న సన్నటి దారిలో నడుస్తున్నాడు. దారిలోనూ రైలు కట్ట వాలులోనూ బంటాల నిండా చెత్తచెత్తగా వుంది. ప్లాస్టిక్ కప్పులూ,





## ఐటం నంబర్‌లో మేఘనా!!

హావస్ పేరుతో డెబ్బయిల్లో వచ్చిన సినిమా బిందుకి పెద్ద పేరు తెచ్చింది వ్యాంప్‌గా. ఇప్పుడు కొత్త హవస్ కూడా మేఘనానాయుడికి అంతే సీను సృష్టించింది. గర్ల్‌ఫ్రెండ్ దర్శకుడు కరన్ రజ్దాన్ తీస్తున్న కొత్త సినిమా 16-17లో మేఘనాయే మొదట హీరోయిన్. కానీ విజయగర్వం మేఘనాకు బుర్రతోపాటు ఒంటికి కూడా ఎక్కింది. బిగించి కట్టిన బెడ్డింగులా తయారవుతోంది ఆ పిల్ల నడుము రోజురోజుకీ. దానితో కరన్ మనసు మార్చుకున్నాడు. వేరే కుర్ర పిల్లల్ని వెదుక్కుంటున్నాడు. నాకెంత వయసనీ...మొన్ననేగా ఇరవై వచ్చింది? రెండేళ్ల తేడాకే ఇంత గోల చేయాలా అంటూ మేఘనా మూతి ముప్ఫయి వంకరలు తిప్పుతోంది. ఎందుకైనా మంచిదని ఐటం నంబర్లు వెదుక్కుంటోంది. ఈమధ్యే రామ్‌షెట్టి ఎ.కె.47 సినిమాలో ఒక చిత్తడి పాటలో అందాలు పరిచేసింది.

బాటిల్సూ, కాగితాలూ, రకరకాల పాలిథిన్ పాకెట్లూ... ఎక్కడ చూసినా ఇదే! ఎదురుగా అవతలిలైను మీద ఏదో రైలు వస్తోంది. పెద్దశబ్దంతో ఆ రైలు దాటిపోయింది. వెంకన్న నడక ఆపలేదు. వంతెన వచ్చింది. వంతెన దాటాలనుకుంటూ వెనక్కు తిరిగి చూశాడు. వెనుకనుండి రైలు వస్తోంది. వెంకన్న అక్కడే నిలబడిపోయాడు. రైలు వేగానికి గాలి ఓ తోపుతోసింది. వెంకన్న నిలదొక్కుకున్నాడు.''అబ్బ ఎంత స్పీడు...'' అనుకుంటూ వంతెన దాటాడు. మళ్ళీ ఎదురుగా అవతలి లైను మీద ఏదో రైలు.... అబ్బ ఎన్ని రైళ్ళో! ప్రతి అయిదు నిమిషాలకూ ఒకటొస్తోంది. చిన్నప్పుడు పది పైసల బిళ్ళ పట్టామీద పెట్టి రైలుకోసం గంటెదురు చూడాల్సి వచ్చేది. అయినా అపుడు ఒకటే లైనుండేది. తను ఏడో తరగతి చదువుతుండగా ఈ రెండో లైను వెయ్యడం మొదలెట్టారు. వందల మంది పనిచేసేవారు. చూట్టానికెంతో సరదాగా వుండేది. తను రోజూ ఈదారినే మూడు మైళ్ళు నడిచి టవున్లో స్కూలుకెళ్ళేవాడు. ఇది అడ్డదారి. రోడ్డమ్మటెల్లాలంటే అయిదు మైళ్ళు. ఎనమిదవ తరగతి పూర్తయ్యేసరికి లైను పూర్తయ్యింది. పది ఫెయిలవడంతో తన చదువు పూర్తయింది. ఎక్కడా మనుషుల జాడ లేదు. అసలీ దారంట మనుషులు తిరుగుతున్న ఆనవాళ్ళే లేవు. చిన్నప్పుడీదారి చాలా సందడిగా వుండేది. అదీగాక ఎపుడూ ఏదోక గాంగ్ లైను మీద పని చేస్తుండేది. లైన్‌మాన్ పెద్ద సుత్తి, పెద్ద రెంచి పట్టుకొని పట్టామీద నడుస్తూ ఎక్కడో ఒకచోట తగిలేవాడు రోజూ! కుర్రాళ్ళమంతా అతన్లా పట్టాల మీద తూలకుండా నడవాలని ప్రయత్నించే వాళ్ళం. పెద్దాళ్ళెవరైనా చూస్తే తిట్టే వాళ్ళు.

ఎదురుగా దూరంగా ఏదో రైలు వస్తోంది. అరెరె... ఎవడాడు? పట్టాల మీద అడ్డంగా పడుకున్నాడు... ఒరే....య్... ఆ...గూ... అంటూ పెద్దగా కేకవేసి లుంగీ మడిచికడుతూనే తన లైనుమీదే రెండు పట్టాల మధ్య పరుగు తీశాడు. రాళ్ళు గలగలా శబ్దం చేస్తున్నాయి. దగ్గరవుతుండగానే అవతలి లైనుమీదకు మారి అతన్ని చేరుకున్నాడు. వెంటనే జబ్బ పుచ్చుకుని లేపబోయాడు. పొట్టి చేతుల చొక్కా తడిసిపోయింది. అతను గింజుకున్నాడు. రెండో జబ్బ కూడా పుచ్చుకొని లైనుమీంచి పక్కకు ఈడ్చుకుపోయాడు వెంకన్న. పీలగా వున్న ఆ కుర్రాడు వెంకన్న పట్టునుంచి విడిపించుకోలేకపోయాడు. రైలు గోలగా వెళ్ళిపోయింది. వెంకన్న తన పట్టు విడవలేదు. ఆ కుర్రాడు సన్నగా వణుకుతున్నాడు. అవతలి లైనుమీద మరో రైలు రావడం చూసిన ఆ కుర్రాడు ''నన్నొదలండి, నేను చచ్చిపోవాలి... నేనింకెంతమాత్రం బతకను.. మీరు నన్నాపలేరు...'' అంటూ తన శక్తినంతా ఉపయోగించి గింజుకొని ఒక జబ్బ విడిపించుకోగలిగాడు. లాగి పెట్టి చెంపమీద కొట్టాడు వెంకన్న. గింజుకోవడం ఆపేసి వేలాడిపోయాడా కుర్రాడు. వెంకన్న నెమ్మదిగా అతన్ని నేలమీదకు జారవిడిచాడు. తన మొహం వెంకన్నకీ, లోకానికీ కనబడకూడదన్నట్లుగా ఆ కుర్రాడు నేలమీద బోర్లా పడుకుని మడిచిన ముంజేతుల మీద నుదురు ఆన్చుకొని ఏడవసాగాడు. అతని చొక్కా తడిసి ముద్దయి వుంది. 'ఇలా వదిలేస్తే కాసేపటికీ ఎండకే సచ్చిపోతాడు' అనుకుంటూ చుట్టూ చూశాడు వెంకన్న. పది గజాల దూరంలో పల్లంలో బొగడ చెట్లకింద శుభ్రంచేసి రెండు వరసలు సిమ్మెంటు స్లీపర్లు పేర్చి వున్నాయి. అక్కడ నీడగా వుంది. వెంకన్న కుర్రాడ్ని జబ్బ పుచ్చుకొని లేపి అతని ఛాతీచుట్టూ తన చెయ్యి చుట్టి పొదివి పట్టుకొని అటువైపు నడిపించుకుని వెళ్ళాడు. తలకు చుట్టుకున్న గళ్ళ తువ్వాలు తీసి సిమ్మెంటు స్లీపరు దులిపి వాటిపై అతన్ని కూర్చోబెట్టాడు. ఆ కుర్రాడు రెండు చేతుల్తో ముఖాన్ని కప్పుకొని తలను కాళ్ళమీదకు వంచి ఏడవసాగాడు. వెంకన్న తువ్వాలు విదిలించి మొహం తుడుచుకుని తర్వాత దాన్ని భుజంమీద వేసుకుని మడిచి పైకి కట్టిన లుంగీని కిందికి జార్చి రెండు చేతులూ నడుంపై ఉంచి ఆ కుర్రాడికేసి చూస్తూ నిలబడిపోయాడు. పావుగంట తర్వాత అతని ఏడుపు తగ్గాక వెంకన్న అతని పక్కనే కూర్చుని భుజంమీద చెయ్యివేసి బుజ్జగిస్తున్నట్టుగా అడిగాడు. ''ఎందుకింద అఘాయిత్యానికి ఒడిగట్టావు?'' ఆ అబ్బాయి నుండి సమాధానం లేదు. కనీసం మొహం ఎత్తలేదు. ''చూడూ.. నేనూ సావాలనే ఈ దారంటొచ్చాను. నాకంటావా.. రెండొంతుల జీవితం అయిపోయింది. నువ్వేమో లేతొంకాయలా వున్నావు. ఇంకా మీసాలు కూడా మొదలవలేదు... ఇంత చిన్నవయసులో ఎందుకు సావాలనుకుంటున్నావు? మీ అమ్మగాని నాన్నగాని తిట్టారా? లేక నాలానే సావుకీ బతుక్కీ తేడాలేకుండా పోయిందా? నువు ఎందుకు సావాలనుకుంటున్నావో చెప్పు. నువు చెప్పింది సబబుగా వుంటే ఇద్దరం కలిసే చద్దాం!'' అన్నాడు వెంకన్న.

ఆ అబ్బాయి తలెత్తి చూశాడు. ఎర్రగా ఉబ్బి నీళ్ళతో వున్న ఆ కళ్ళల్లో ఆశ్చర్యం కనిపిస్తోంది. ఎండకి కమిలిన మొహం, చెంపమీద వెంకన్న వేలి ముద్రలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అతనలా వెంకన్న మొహంలోకి చూస్తూ వుండిపోయాడు.

''నువు నమ్మడంలేదు కదూ! నేను చెప్పేది నిజం! నా పేరు వెంకన్న! నేనో రైతును. అల్లదిగో అదే మా ఊరు. మా అయ్య నాకు నాలుగెకరాలు అప్పజెప్పాడు. దిగుబడుల్లో ఎచ్చుతగ్గులున్నా నమ్ముకున్న నేల నన్నన్యాయం చెయ్యలేదు. ఒక బ్రహ్మరాక్షసిని భార్యగా కట్టబెట్టాడా దేవుడు. నాకో కొడుకు, కూతురు. కొడుకు డొనేషను గట్టి ఎమ్సియ్యే ఎలగబెట్టాడు. హైద్రాబాద్‌లో నెలకు మూడువేలు తెచ్చుకుంటున్నాడు. ఇంకా పెళ్ళి చెయ్యలేదు. ఏం సేత్తాను.. ఆడి జీతం ఆడికే సాలడం లేదట. ఆడి సదవుకే నా బతుకారిపోయింది. ఆడ్నైతే నేను లొంగదీసీద్దును. డిగ్రీ అవగానే అరకపట్టించేద్దును. ఆ రాక్షసిముండ... నా పెళ్ళాం... పడనివ్వలేదు. బాగా బలిసినోళ్ళతో పోల్చి ఇంతోటి డొనేషను చదువుకీ ఆడికి మోటారు సైకిలూ, సెల్‌ఫోనూ నా ప్రాణాలు తోడేసి కొనిపించింది. దాంతో అప్పులపాలయ్యాను. పిల్లకి కట్నంగా ఎకరం ఇచ్చేశాను. సంబంధం మంచిదే! పిల్ల పెళ్ళి విషయంలోనూ నా పెళ్ళామే నా పాలిట దెయ్యమై పీక్కుతింది. ఆళ్ళతోటీ, ఈళ్ళతోటీ పోల్చి పెళ్ళికి నానాహంగామా చేసి నా కొంప ముంచింది. కొడుకు సదువుకీ, పిల్ల పెళ్ళి ఖర్చులకీ అయిన అప్పు మూడెకరాలూ అమ్మేస్తేగాని తీరలేదు. మొత్తం అమ్మేయడానికి నా మనసొప్పలేదు. కరువుకాలంలో కూడా కడుపు కట్టుకొని ఆ నాలుగెకరాలూ నాకప్పజెప్పాడు మా అయ్య. అంచేత రెండెకరాలమ్మి చాలావరకూ అప్పు తీర్చాను. మా రవణయ్య బావకి లక్షదాకా ఇవ్వాలి. ఆడు చాలా మంచోడు. ఎవసాయం ఆడికి చాతనవలేదు.

ఎవడో తలకుమాసినోడు చెప్పిన మాటలు విని భూవులమ్ముకుని ఆ డబ్బు బాంకులో వేసుకున్నాడు. బాంకోళ్ళు వడ్డీలు తగ్గించేయడంతో సగం డబ్బు ఊళ్ళోవాళ్ళకప్పులిచ్చాడు. రెండ్రూపాయలకే! మిగిలిన సగం టవును బ్యాంకులో వేశాడు. అదికాస్తా దివాళా తీసింది. అన్నివిధాలా నాశనమయిపోయాడు పాపం. భూవి అమ్మేయకుండా నాలాంటోడికి కౌలుకిచ్చినా మారాజులా బతికేసును. ఇపుడాడి కొడుకును ఇంజనీరింగు చదివించాలంట. పేమెంటు సీటు వస్తాదంట. వారం పదిరోజుల్లో కనీసం ఏభైవేలు కావాలని నిన్న వచ్చి పీకలమీద కూర్చున్నాడు. ఇప్పట్లో ఇయ్యలేనని కావలిస్తే ఆ ఎకరం నేల కొనేసుకోమని చెప్పాను. భూమి కొనే డబ్బుంటే నిన్నడుగుతానా అంటూ రెచ్చిపోయి వీధిలో నానాఅల్లరి చేశాడు. వారం రోజుల్లో ఏభైవేలూ ఇవ్వకపోతే నా యింటిముందే ఒంటిమీద కిర్సనాయిలు పోసుకుని అంటించుకుంటానన్నాడు. నా పరిస్థితి తెలిసి కూడా అలా చేశాడు. సొతాగా మనిషి చాలా మంచోడు. కష్టాలు కాల్చేస్తుంటే మనసు రాయయిపోతుందేమో! ఆడి కొడుకాడ్ని ఉద్ధరిత్తాడనుకుంటున్నాడు. నా కొడుకు నా నెత్తినెంత రాయెట్టాడో చూస్తూ కూడా ఏవిటో ఆ నమ్మకం. ఈడున్నదంతా కొడుకు చదువు కార్చేస్తే రేపు ఆడీడ్ని సూత్తాడని గారంటీ ఏంటి? అసలాడికి మంచి ఉద్యోగం రావాలి కదా! నేనామాటంటే డబ్బులివ్వలేక అలా మాట్లాడుతున్నాననుకుంటారని అనలేదు....'' అని చెప్పి ఒక నిమిషమాగి నిట్టూర్చాడు వెంకన్న.

కుర్రాడు శ్రద్ధగా వింటున్నాడు. బరువెక్కిన గొంతుతో మళ్ళీ చెప్పసాగాడు వెంకన్న. ''రాత్రంతా ఆలోసించాను... ఊహ తెలిసిందగ్గరనుండీ కష్టపడుతూనే వున్నాను. ఎపుడూ సుఖంలేదు. అయినా నేనెపుడూ బాధపడలేదు. పరువుకోసం బతికాను. మనశ్శాంతి వుంటే చాలనుకున్నాను. పెళ్ళయిందగ్గర నుండీ ఏనాడూ ప్రశాంతంగా నిద్రపోలేదు. పొలంలో ఉన్నంతసేపే నాకు బాగుంటుంది. ఇపుడా పొలం కూడా పోతోంది. మా ఆవిడ దృష్టిలో నేనో పనికిమాలినోడిని. అయితే ఊళ్ళో మనవంటే మంచి 'ఇది'. ఆ ఎకరం నేలమీద రవణయ్య బావ అప్పు తీర్చలేను. నా కొడుక్కో పది లక్షల కట్నం వస్తుందని దాంతో అప్పు తీర్చేయొచ్చని ఏవేవో కుళ్ళు ఆలోచనలు చేస్తోంది మా ఆవిడ. ఆ ఎకరం నేల కూడా అమ్మేయాలంటే మా అయ్య గుర్తొచ్చి ఏడుపొస్తోంది. తరతరాలుగా వస్తున్న సంబంధమేదో తెగిపోతున్నట్లనిపిస్తోంది. నా కొడుకు మంచి ఉద్యోగం సంపాదిస్తాడని, ఒకవేళ సంపాదించినా నా అప్పు తీరుస్తాడని గాని నాకేమాత్రం నమ్మకం లేదు. ఎంతసేపూ వాడి సమస్యలే చెబుతాడుగానీ నువ్వెలాగున్నావని ఒక్కసారీ అడగడు. ఊరొదిలిపోయి కూలో నాలో చేసుకొని బతకొచ్చు. ఒంట్లో ఓపికుంది. కాని ఆ రాక్షసి గెంజినీళ్ళు కూడా కుదురుగా తాగనివ్వదు.... నాకు తెలుసు. ఎన్నిధాలాలోచించినా.. బతికుండడం బుద్ధితక్కువే అనిపిస్తోంది. నేను చచ్చినా ఏడ్చేవాళ్ళు లేరు. దినం ఖర్చులకు దాయకుండా చచ్చినందుకు నా కొడుకేడుస్తాడు. ఊరోళ్ళేవైనా అనుకుంటారని నా పెళ్ళమేడుస్తుంది. నా కూతురు రెండ్రోజులేడుస్తుంది. తర్వాత దాని సంసారంలో పడి అదీ మరిచిపోతుంది. నిజంగా ఏడిస్తే వాడు మా రవణయ్య బావే! తను బెదిరించినందుకే చచ్చిపోయానని బాధపడతాడు పాపం!.. అదిరా అబ్బాయ్ నా కథ... నువ్వే చెప్పు... ఇంకా నేను బతకడం అవసరమంటావా?... మరి నీ కథేంటి? నువ్వెందుకు చావాలనుకున్నావు?''

ఆ అబ్బాయి కొంచెం తేరుకున్నాడు. ''నేనూ... నేనూ...'' అని ఆగిపోయాడు. మళ్ళీ కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయతనికి. వెంకన్న చూపులతోనే చెప్పమని ప్రోత్సహించాడు. ''నాకూ.. మెడిసిన్ రాంకు రాలేదు' అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు. ''ఛస్.. మెడిసిన్ సీటు రాకపోతే ఛస్తావా? వేరే చదువులే లేవా? బతికేదారే లేదా? ఈమాత్రం దానికే చావాలంటే ఈ దేశంలో అందరూ చావాల్సిందే'' కోపంగా అని అసహనంగా అటూ ఇటూ రెండడుగులు వేయసాగాడు వెంకన్న.

''అదికాదు... చిన్నప్పట్నుంచీ నన్ను డాక్టర్ని చెయ్యాలని మా అమ్మ నాన్న చాలా కష్టపడ్డారు నాకోసం. చాలా ఖర్చుపెట్టి మంచి కాలేజీలో చేర్చారు. నేను చదువుకున్నంతసేపూ ఎంత రాత్రయినా సరే నా దగ్గరే కూర్చునేవారు మా నాన్న. నేను కూడా చాలా కష్టపడి చదివాను. ఈ రెండేళ్ళూ సినిమా కూడా చూడలేదు. వీకెండ్, మంత్లీ, గ్రాండ్ టెస్ట్లన్నింటిలోనూ ఫస్ట్ లేదా సెకండ్ వచ్చేవాడిని. ఎమ్సెట్‌లో వందలోపు రాంక్ వస్తుందనేవారు. తీరా ఎగ్జామ్ టైముకి టెన్షనెక్కువైపోయి బుర్ర పని చేయలేదు. అన్నీ తెలిసినవే అయినా...'' అంటూ వెక్కుతూ నెమ్మదిగా తల మోకాళ్ళమీద వాల్చుకున్నాడు.

''కంగారుపడి పాడుచేశావనుకో.... ఏవయింది? నీలో సరుకుంది... మళ్ళీ రాయొచ్చు కదా?'' కాస్త చిరాకుగా అడిగాడు వెంకన్న.

''నేనూ అలానే అనుకున్నాను... కానీ..'' అంటూ మళ్ళీ సన్నగా ఏడవసాగాడు.


''కానీ .. ఏవయింది?... అమ్మా, నాన్న తిట్టారా?... కొట్టారా?''

''లేదు లేదు... నన్నేవీ అనలేదు. మా నాన్న చిన్నపిల్లాడిలా ఏడ్చేశారు. నిన్నంతా మంచంలోంచి లేవలేదు. భోజనం కూడా చెయ్యలేదు. మా అమ్మ రోజంతా ఏదో సణుగుతూనే వుంది. ఈవేళ కూడా మా నాన్న లేవలేదు. టిఫిను తినలేదు... అందుకే... అందుకే...'' మళ్ళీ ఏడవసాగాడు.

''నీ జీవితం మీద తనంత ఆశ పెట్టుకోవడం మీ నాన్న తప్పు. అయినా నాల్రోజులు బాధపడ

## ఈ పిల్లకు పెళ్ళవుతుందా?

సుష్మితాసేన్‌కు అన్నీ తొందరే...కొంపలంటుకుపోయినట్టు తన జీవిత కథ రాసేస్తోంది. వాళ్లమ్మకేమో దిగులు. ఇంకా పెళ్లి... పిల్లలూ...లేకుండానే రాసుకునేందుకు ఏముంటుందని? అర్జెంటుగా పిల్ల జాతకంచూసి అసలు పెళ్లి కళ ఎప్పుడుందో చెప్పమని జ్యోతిషవేత్తలందరి చుట్టూతా తిరుగుతోంది. తల్లి స్పీడుచూస్తుంటే సుష్మిత పెళ్లి చాలా తొందరగానే జరిగేట్టుంది. సూటిగా మాటాడే సుష్మిత తన జీవితకథలో కూడా అలాగే అన్ని విషయాలూ బోల్డ్‌గా రాస్తుందని గుర్తెరిగిన చాలా మంది మిత్రులు హడిలిచస్తున్నారు, తమ కొంపలకేం ముప్పు వస్తుందోనని. శత్రు శిబిరానికి చెందిన హీరోయిన్‌లు మాత్రం కసిగా''అందుకే అన్నారు పెద్దవాళ్లు ఏ వయసులో జరగవలసిన ముచ్చట ఆ వయసులో జరగాలని. పెళ్లీడు దాటిపోయిన పిల్లలందరికీ సాధారణంగా వచ్చే పిచ్చే ఇది'' అంటున్నారు.



తాడు. తర్వాత తనే సర్దుకుంటాడు. ఆమాత్రం దానికి బంగారంలాంటి బతుకును బలిచేస్తావా?'' అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు వెంకన్న. అప్పుడే చిన్నగా దగ్గు వినిపించింది. వెనక్కి తిరిగి చూశాడు వెంకన్న. ఎప్పుడొచ్చాడోగాని ఓ చిన్న కుర్రాడు నిలబడి వున్నాడు. ఆశ్చర్యంగా అతని వైపు చూశాడు వెంకన్న. ఆకుర్రాడి మొహం కనిపించడం లేదు. అయిదారేళ్ళుంటాయనిపించింది. అతని పక్కనే అతనికంటే చాలా పెద్దదైన ప్లాస్టిక్ గోనెసంచి నిలబెట్టుంది. అతని నెత్తిన టోపీ, మాసిన చొక్కా, నిక్కరు, కాలికి ప్లాస్టిక్ జోడు, చంకన గుడ్డసంచితో చిత్రంగా కనిపించాడు వెంకన్నకు.

''ఎవర్రా నువ్వు? ఇక్కడేం చేస్తున్నావు?'' అడిగాడు.

''సత్తిగాడండి నా పేరు. చిత్తు కాగితాలూ, ప్లాస్టి సీసాలూ, గ్లాసులూ గట్టా ఏరుకుంటాను'' అంటూ తలెత్తి వెంకన్న మొహంలోకి చూశాడు. టోపీ షేడు కిందున్న మొహం స్పష్టంగా కనిపించింది. ఉలిక్కిపడ్డాడు వెంకన్న. ఆ కుర్రాడికి ఓ కన్ను గుడ్డిది. నల్లని మొహంలో ఉబికిన తెల్లని కనుగుడ్డుతో వాడు వికృతంగా వున్నాడనిపించింది.

''టవునొదిలేసి ఇంతదూరమొచ్చావేంటి? ఇక్కడేం దొరుకుతాయి?'' అడిగాడు వెంకన్న

''అక్కడేం దొరకడం లేదు. నాలాంటోళ్ళు చిన్నా, పెద్దా కలిసి వందమందికి పైగా వున్నారు. నీళ్ళు తాగేసింతర్వాత రైల్లోంచి ఖాళీ సీసాలు, టీకప్పులు బయట పడేస్తారు కదా! అవేరుకుంటాను'' చెప్పాడా కుర్రాడు. మాట చాలా స్పష్టంగా వుంది. గొంతు తియ్యగా వుంది.

''అసలు రైలు రోడ్డుమీద ఏరుకోవాలనే ఆలోచన నీకెలా వచ్చిందిరా?'' ఆశ్చర్యంగా అడిగాడు వెంకన్న.

''టవున్లో పొద్దస్తమానూ తిరిగినా పది రూపాయలు మించి రావడంలేదని నేనే ఆలోచించి ఇది కనిపెట్టాను'' కొంచెం గర్వంగా చెప్పాడా కుర్రాడు.

''రోజుకెంత వస్తుంది?''

''పాతిక ముప్ఫై వస్తుంది''

''ఏం చేస్తావా డబ్బులు? సినిమాలు చూస్తావా?''

''లేదండి.. ఇల్లు గడవడమే కష్టంగా వుంది?''

''అదేంటి! మీ అమ్మా, నాన్నాపనులకెళ్ళరా?''

''మా నాన్న తాగి తాగి చచ్చిపోయాడండి. అప్పుడే మా అమ్మకి పక్షవాతం వచ్చేసింది. మా అమ్మమ్మకి కళ్ళు సరిగా కనిపించవు. అయినా మా ఇళ్ళదగ్గరున్న డాబాల్లో ఏవో పనులు చేసి మిగిలిన అన్నం, కూరలు తెస్తుంటుంది. మా ముగ్గురికి నేను సంపాదించేదే ఆధారం'' చెప్పాడా కుర్రాడు.

వెంకన్న ఆశ్చర్యపోతూ ''అరెరె... చాలా ఆసక్తిగా వుందిరా నీ కథ. ఇలా రా... ఇలా కూర్చో'' అంటూ భుజాలు పట్టుకుని స్లీపర్ల మీద కూర్చోబెట్టాడు.

''ఇంతకీ నీ వయసెంతుంటుందిరా?''

''క్రితం నెల్లోనే పదొచ్చాయని మా అమ్మమ్మ చెప్పింది''

వెంకన్న అదోలా పెద్దకుర్రాడి మొహంలోకి చూశాడు. నోరు తెరుచుకొని అలా చూస్తున్న పెద్దకుర్రాడు వెంకన్న చూపుల నుండి తన చూపు మరల్చి నెమ్మదిగా ''బాగా దాహమేస్తోంది'' అన్నాడు.

''నాకూ దాహమేస్తోంది కాని ఇపుడు నీళ్ళెక్కడ దొరుకుతాయి?'' అన్నాడు వెంకన్న.

''నా దగ్గరున్నాయి ఇస్తానుండండి'' అంటూ భుజానున్న సంచి తీశాడు చిన్నకుర్రాడు. ఆ సంచిలో ప్లాస్టిక్ సీసాలో నీళ్ళు, చిన్న స్టీలు బాక్సు, ఒక చాకు వున్నాయి. నీళ్ళ సీసా పెద్దకుర్రాడికందించాడు. పెద్దకుర్రాడు సీసా ఎత్తిపెట్టి ఆబగా తాగుతుంటే వెంకన్న హెచ్చరించాడు. ''అన్నీ

''మా నాన్న తాగి తాగి చచ్చిపోయాడండి. అప్పుడే మా అమ్మకి పక్షవాతం వచ్చేసింది. మా అమ్మమ్మకి కళ్ళు సరిగా కనిపించవు. అయినా మా ఇళ్ల దగ్గరున్న డాబాల్లో ఏవో పనులు చేసి మిగిలిన అన్నం, కూరలు తెస్తుంటుంది. మా ముగ్గురికి నేను సంపాదించేదే ఆధారం''

తాగేయకు. నేను కొంచెం గొంతు తడుపుకోవాలి... ఆడికుండాలి'' అన్నాడు.

''నాకక్కర్లేదండి... ఎదర గేటుదగ్గర గేటుమన్ గారు ఇస్తాడు అడిగితే'' అన్నాడు చిన్నకుర్రాడు.

''ఆ బాక్సులో ఏముందిరా? ఆ చాకు ఎందుకు?'' పెద్దకుర్రాడి నుంచి సీసా అందుకుంటూ అడిగాడు వెంకన్న.

ఈ బాక్సులోది అన్నవండి. ఈ చాకూ... ఈ చాకు బెదిరించడానికండి'' చివరిమాటలు సిగ్గుపడుతూ చెప్పాడు చిన్నకుర్రాడు.

వెంకన్నకు నవ్వు వచ్చింది. ''ఇంతున్నావు... ఎవర్ని బెదిరిస్తావురా దాంతో?''

''నల్లపిల్లిగాడని ఒకడున్నాడండి. ఆడు నాకంటే బాగా పెద్దోడూ, బలమైనోడూ. ఆడు నేనేరుకున్న వాట్లో మంచివన్నీ లాగేసుకున్నాడండి రెండుసార్లు. మా అమ్మమ్మతో చెబితే ఈ చాకిచ్చి బెదిరించమని చెప్పింది. ఆడు కనబడగానే చాకు బయటకుతీసి పట్టుకుంటానండి. అప్పట్నుంచీ ఆడు నాజోలికి రావడంలేదు. రెండు మూడుసార్లు దూరంనుండే రాళ్ళు గిరాటేశాడు అంతే!'' చెప్పాడు చిన్నకుర్రాడు.

నీళ్ళు తాగడానికి పైకెత్తిన సీసా అలానే పట్టుకొని బొమ్మలా నిలబడిపోయాడు వెంకన్న. జిడ్డు మొహంలో ఆశ్చర్యం నిండగా విప్పారిన కళ్ళతో నోరు తెరుచుకొని అలా చూస్తుండిపోయాడు పెద్దకుర్రాడు. వెంకన్న మరునిముషంలో తేరుకుని నీళ్ళు తాగి ఖాళీసీసా చిన్న కుర్రాడి పక్కన పెట్టి లుంగీ కొంచెం పైకెత్తి లాగి చిన్నకుర్రాడి ముందు గొంతుకూర్చుని వాడిమొహంలోకి అబ్బురంగా చూస్తూ వాడి భుజంమీద చెయ్యివేసి 'నువ్వురా మనిషంటే' అన్నాడు. చేతి బరువు మోయలేకపోతున్నట్టుగా చిన్నకుర్రాడు కొంచెం ముందుకు వంగాడు. తలవంచుకున్నాడు. మరో నిముషంలో వాడి టోపీనే చూసి వెంకన్న చూపును పెద్దకుర్రాడివైపు తిప్పి అతని కళ్ళలోకి చూశాడు. పెద్దకుర్రాడు తల దించుకున్నాడు. ఏవీ మాట్లాడలేదు.

భుజం మీదున్న చెయ్యి తీసి గెడ్డంకింద వేలు పెట్టి లేపుతూ చిన్నకుర్రాడ్ని అడిగాడు వెంకన్న – ''ఆ కన్నెలా పోయిందిరా?''

''కాయితాలేరుకునే దగ్గర గొడవొచ్చి మస్తానుగాడూ నేనూ కలబడ్డామండి. చెత్తకుప్పలో వున్న పుల్ల గుచ్చుకుందండి'' చెప్పాడు చిన్నకుర్రాడు.

కొంతసేపు మౌనంగా వుండిపోయాడు వెంకన్న. తర్వాత అనునయంగా అడిగాడు.

''ఇంత చిన్నవయసులో ఇంత కష్టపడుతున్నావు! విసుగు రావడంలేదూ! ఎందుకీ బతుకు అనిపించడం లేదూ?''

''ఏవీ దొరకనిరోజు కొంచెం బెంగగా వుంటుంది. మిగతా రోజులన్నీ బాగానే వుంటుంది'' చెప్పాడు చిన్నాడు.

వెంకన్న పెద్దాడివైపు తిరిగి ''అదిరా అబ్బాయ్ సంగతి.... ఇప్పుడు చెప్పు మనవేం చేద్దాం'' కాస్త గంభీరంగా అడిగాడు.

''నేనింటికెళ్ళిపోతాను'' నెమ్మదిగా వణుకుతూ చెప్పాడు పెద్దకుర్రాడు.

'నాకు నీలాంటి కొడుకుంటే ఎంత బావుణ్ణో! వస్తావేంట్రా నిన్ను పెంచుకుంటాను?'' చిన్నకుర్రాడ్ని అడిగాడు వెంకన్న.

వెంటనే చిన్నకుర్రాడి మొహంలో ఆందోళన కనిపించింది. కంగారు గొంతుతో ''అమ్మో! మా అమ్మను అమ్మమ్మను ఎవరు చూస్తారు?.. నేనెళతానండి'' అంటూ ఖాళీ సీసా తీసుకుని సంచిలో పెట్టి సంచిని భుజాన తగిలించి తన మూటవైపు గబగబా అడుగులేశాడు.

''ఒరేయ్... ఒక్క నిముషమాగరా....'' అంటూ చిన్నకుర్రాడివైపు నడిచి తన భుజంమీద టవలు తీసి సన్మానంలో శాలువా కప్పినట్టు చిన్నోడి భుజాల మీంచి కప్పి మెచ్చుకోలుగా భుజంతట్టి 'వెళ్ళిరా' అన్నాడు వెంకన్న. ★